# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు    జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి





అన్ని స్కూళ్ళ, కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములు మిల్లు ధరలకే లభించును

ఖాదీ భాండారం

ట్రంక్ రోడ్డు, ఎ.సి. సెంటర్, నెల్లూరు, ఫోన్ 23709


ఈనాడు రామోజీరావు భయం లేకుంటే ఈపాటికి బార్ల తలుపులు బార్లా తెరిచేవారు!

# బొక్కసం నింపను బ్రాందీయే గతా?

**సారా నిషేధం యదాతథం -**
**బ్రాందీ, విస్కీలకు మాత్రం స్వేచ్ఛ;**
**సబ్సిడీ బియ్యం నాలుగు రూపాయలు -**
**రైతులకు విద్యుత్ ధర మూడింతలు!**

ఆర్థిక సంక్షోభంలో మునిగిపోతు వరకు కూరుకు పోయిన రాష్ట్ర ప్రభుత్వాన్ని రక్షించే తరుణోపాయం ఇప్పటి వరకు ఎవరి ఆలోచనకూ తట్టడం లేదు. చంద్ర బాబు నాయుడు ప్రభుత్వ ఆస్తులు, అప్పులపై శ్వేత పత్రాలు విడుదల చెస్తూ, తన చేతిలో ఏమీ లేదని నిస్సంకోచంగా వెల్లడి చేస్తున్నారు. వ్యక్తులు ఇన్‌సాల్వెన్సీ పిటిషన్లను కోర్టులలో దాఖలు చేసినట్లు - చంద్ర బాబు సర్కారు తన దివాలా ప్రకటనను ప్రజల మధ్య వదిలి పెడుతున్నది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చాలా తెలివిగా వ్యవహరించారు. తప్పు లేదని, వచ్చే అవకాశం కూడా లేదని ప్రజలకు ముందు గానే వివరించడం ద్వారా తాను తీసుకోబోయే కఠిన నిర్ణయాలకు ప్రతిఘటనలు ఎదురు కాకుండా జాగ్రత్త పడుతున్నా రాయన. ఈ వివరాలివి చెప్పకుండా నేరుగా పన్నులు పెంచి వుండినా, సబ్సిడీ బియ్యం ధర పెంచి వుండినా నిరసన పెల్లుబికి వుండేది. అనువైన పరిస్థితులు కల్పించి ప్రజలను మానసికంగా సన్నద్ధం చేస్తున్నారు.

ఈ సమస్య నుంచి ఎట్లా బయట పడాలో ఎవరికీ అర్థం కావడం లేదు. అప్పులు చేసి, తప్పించు కొనే అవకాశం లేదు. ఇప్పటికే 17 వేల 372 కోట్ల అప్పులున్నాయి. రోజుకు 10 కోట్ల వడ్డీ కట్టవలసిన దుస్థితి దాపురించ నున్నదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేంద్రం నుంచి సాయం అందు తుందను కుంటే, అక్కడా నిరాశే ఎదురైంది. తన ప్రయత్నంతో ప్రధాన మంత్రి అయిన దేవెగౌడ తన మాటవిని; మద్య నిషేధం, సబ్సిడీ బియ్యం పథకాలకు నష్ట పరిహారంగా వెయ్యి కోట్లు ఇవ్వక పోతారా అని చంద్ర బాబు ఆశ పడ్డారు. కానీ అక్కడి నుంచి ఒక్క రూపాయి వచ్చే సూచన కన్పించడం లేదు. కొత్త పన్నులు వేయడం వీలయ్యేట్లు లేదు. ఇప్పటికే ప్రక్క రాష్ట్రాలతో పోలిస్తే పన్నుల ధికంగా వున్నాయి. వాటిని ఇంకా పెంచితే వ్యాపారాలు, పరిశ్రమలు ప్రక్క రాష్ట్రాలకు తరలి వెళ్తాయి. అందువల్ల రాష్ట్రం మరీ ఆర్థికంగా నష్ట పోతుంది.

ఈ పరిస్థితులలో తరుణోపాయం ఏమిటి? బ్రాందీ షాపులు తెరిచి, బొక్కసం నింపు కోవడం ఒక్కటే మార్గమని ఆర్థిక శాఖ అధికారులు సూచిస్తున్నారు. మద్య నిషేధాన్ని సారాయి వరకు పరిమితం చేసి; బ్రాందీ విస్కీలను అనుమతిస్తే కనీసం వెయ్యి కోట్ల ఎక్సైజ్, 400 కోట్ల అమ్మకం పన్ను లభిస్తుందని అంచనా వేస్తున్నారు. మద్య నిషేధం అమలులో వున్నప్పటికీ రాష్ట్రంలో మద్యం సరఫరా నిరంత రాయంగా కొనసాగు తున్నదని;

కొరవ 5 పేజీలో


*Congratulations*



You might have missed the STATE RANK by ONE MARK

*But....*

You made A MARK by raising your performance to dizzy heights.

*We are proud of you* **MAHESH**

Name : V. MAHESH
Class : S.S.C
Regd.No. : 964720
Marks : 550/600

- MANAGEMENT & STAFF

**Dr. C.V. Raman Residential School**

Congratulations ***Satish,*** for performing well in JIPMER Entrance Test in the First Atempt itself.

We know you are exceptional and once again you proved that you have the calibre to perform well at All India Level.



K. Sathish
Reg. No. 620190
JIPMER
15th Rank

- MANAGEMENT & STAFF

**Dr. C.V. Raman Junior College**

## ADMISSION NOTIFICATION

FOR REGULAR INTERMEDIATE COURSE (Bi.P.C., M.P.C. & M.E.C. Only)

Admissions will be made on the basis of personal scrutiny.

**Classes Commenced**

We are proud to announce the introduction of a new combination M.E.C. (Maths, Economics& Commerce)

For more details contact

**Dr. C.V. RAMAN JUNIOR COLLEGE**

Saraswathi Nagar, Dargamitta, Nellore-524 003. Ph: 28977.

Contact Straight away for Admission into Residential College

ROOPA ADS, Ph:23485.

కలెక్టరుకు సిపిఎం, తెలుగు నాయకుల విచిత్ర అర్జీ

# జమీన్‌రైతుకు హాని జరిగితే తమకు సంబంధం లేదట!

జమీన్ రైతు పై నిరసన ప్రదర్శనలు, తిట్లు, శాపనార్థాలతో, మంత్రి పదవి తెలుగు దేశం, సిపిఎం నాయకులు ప్రత్యక్ష బెదిరింపులకు పూనుకొంటున్నారు. ఈ వారం పత్రికలో మంత్రిపై ఒక్క విమర్శ కన్పడినా చాలా తీవ్ర పరిణామాలు ఎదుర్కో వలసి వస్తుందని ఒక వ్యక్తి ఫోన్‌లో బెదిరించారు. పేరడిగితే చెప్ప లేదు. సిపిఎం నాయకులు ఇంకొక వైపు తమ హింసాత్మక వైఖరికి ప్రాతిపదికను సిద్ధం చేసుకొంటున్నారు. వారి పార్టీలో 'మార్షల్స్ ట్యాబ్' అని ఒకటి వుందట.

ఇతరులపై దాడులు, దౌర్జన్యాలు జరపడానికి ఆ ట్యాబ్‌ని వినియోగిస్తారట. జమీన్ రైతుకు సంబంధించి ఆ ట్యాబ్‌కు బాధ్యత అప్ప చెప్ప బడిందని; జాగ్రత్తగా మసలు కోవడం అవసరమని సిపిఎం పార్టీ నాయకత్వ పోకడలు గిట్టని సభ్యులు కొందరు మాకు సూచించారు. జక్కా వెంకయ్య గారే స్వయంగా గ్రీన్ సిగ్నల్ మంజూరు చేసిన తర్వాత ఎంత ప్రమాదమైనా జరగ వచ్చునన్నది వారి హెచ్చరిక.

ఇందు కనుగుణంగా సిపిఎం నాయకుడు శ్రీ చెన్నేటి రమణా రెడ్డి కలెక్టరుకు, ఎస్పికి ఒక అర్జీ సమర్పిస్తూ — సిపిఎం పైన, మంత్రి పైన అబద్ధాలు వ్రాస్తున్న జమీన్ రైతుపై, అవి సహించ లేని 'ప్రజలు తెల్పే నిరసన' వల్ల ఏర్పడే 'శాంతి భద్రతల సమస్యకు' ఈ రెండు పార్టీల నాయకులకూ ఏటువంటి సంబంధం లేదని 'ముందుగానే' విన్నవిస్తున్నట్లు ప్రకటించారు. దీని అర్థం పెద్దగా విడమర్చి చెప్ప నవసరం లేదు. జమీన్ రైతు పైన దాడులు జరగ బోతున్నాయని ఆయనకు ముందుగా ఎట్లా తెలిసింది? దాడులకు, దౌర్జన్యాలకు తాము పథకం రచించి వుంటేనే గదా ఆ విషయంలో వారి ముందు జాగ్రత్త పడుతుంటేది? కలెక్టరుకి ఇచ్చిన ఈ అర్జీపై సంతకం చేసిన టౌన్ తెలుగు దేశం అధ్యక్షుడు శ్రీ అరిగల కోదండ రామయ్యను వివరణ అడిగితే — 'ఎవరైనా కార్యకర్తలు మిమ్మల్ని ఏదైనా చేస్తే దానితో మంత్రికీ, సిపిఎం నాయకులకు సంబంధం లేదని' తెల్పు కొంటున్నాం అన్నారు. ఏ కార్యకర్తలు ఏమి చేయ బోతున్నారని అడిగితే — నాకు తెలియదు, ప్రకటనపై సంతకం పెట్టమంటే పెట్టాను, అంతే అన్నారు కోదండ రామయ్య.

**జరపబోయే దాడికి ముందుగానే రంగం సిద్ధం చేస్తున్నారా?**

మొత్తానికి మంత్రి శ్రీ టి. రమేష్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ జక్కా వెంకయ్యలు చాలా పెద్ద ప్రయత్నంలోనే వున్నట్టున్నారు. పత్రికల మీద, పత్రికా విలేఖరుల మీద దాడులు చేసి, విమర్శలు అణచి వేయాలనే దుర్బుద్ధి ఈ జిల్లా రాజకీయ వాదులలో ఇప్పటి వరకు లేదు. ఆ మహా గొప్ప సాంప్రదాయన్ని ప్రారంభించిన ఘనత రమేష్ రెడ్డి గారికే లభిస్తుంది.




కంటి డాక్టర్ స్వర్గీయ రఘురామిరెడ్డి చతుర్థ వర్ధంతి సందర్భంగా ఉచిత నేత్ర చికిత్సా శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సి. మహేష్ రెడ్డి

# రాపూరు ఫోన్లను సిబ్బందే కాల్చేశారా?

తమపై ఫిర్యాదు చేసి, బదిలీకి కారణమైన ప్రజలపై కక్ష తీర్చుకొన్న టెలిఫోన్ వుద్యోగుల తీరును చూసి విస్తు పోవాల్సి వస్తున్నది. రాపూరు ఎస్.టి.డి లైన్లు సరిగా పనిచేయడం లేదని టెలిఫోన్ వినియోగ దారులు జిల్లా వున్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. టి.డి.ఎం, ఎస్.డి.డి.టి లను రాపూరు వినియోగ దారుల సంఘం ద్వారా పిలిచి పొదలకూరు ఆపరేటర్లు రాపూరు ఎస్.టి.డి ఫీజులు పెరికి వేసిన వైనాన్ని వివరించారు. వుద్యోగుల తీరును స్వయంగా చూసిన అధికారులు పొదలకూరులో పనిచేసే ఆపరేటర్లను ట్రాన్స్‌ఫర్ చేశారు. దీనికి ఆగ్రహించిన ఆపరేటర్లు ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ ద్వారా టెలిఫోన్ లైన్ల బోర్డు కాలిపోయేలా చేశారు. ఈ బోర్డు వెంటనే రిపేరు చేయలేరు. దీని స్థానంలో కొత్త బోర్డును పెట్టాలంటే నెలకు పైగా సమయం కావాలి. ఈ లోపల బయటి ప్రాంతాలకు ఫోన్లు చేసేందుకు రాపూరు వాసులు నెల్లూరుకో, గూడూరుకో రావల్సివస్తుంది. వున్నతాధికారులు ఇక్కడి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని సాధ్యమైనంత త్వరలో కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా వార్తలు

**కానిస్టేబుల్‌కు దేహశుద్ధి**

తాగిన మత్తులో వీరంగం

కొరవ 8 పేజీలో


# ఉత్తరక్రియలు



జననం 28.3.1910

## వేమారెడ్డి వెంకురెడ్డిగారు

ExMLA, పాపిరెడ్డిపాళెం.

8-6-96 తేది స్వర్గస్తులైనారు. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఉత్తరక్రియలు

24-6-96తేది నిలుపు

25-6-96తేది పెద్దకర్మ

26-6-96తేది ఎత్తురేవు

తోటపల్లిగూడూరు, పాపిరెడ్డిపాళెం లోని మా స్వగృహమున జరుగును బంధు మిత్రులు తెలియగోరుతున్నాము.

భార్య: లక్ష్మీకాంతమ్మ

కుమారులు: వెంకటసుబ్బారెడ్డి-సరస్వతమ్మ
వెంకట శివరామప్రసాద్-శశీదేవి

కుమార్తెలు, అల్లుళ్ళు: దువ్వూరు సరోజనమ్మ-ఆదిశేషారెడ్డి
మారంరెడ్డి రుక్మిణమ్మ-రాధాకృష్ణారెడ్డి
వి.ఎ. వరలక్ష్మమ్మ-రామకృష్ణారెడ్డి
దేవళ్ళ శారదమ్మ-వేణుగోపాలరెడ్డి
గూడూరు సులోచనమ్మ

మనుమళ్ళు-మనుమరాళ్ళు

